




న్యాశాయంపేట : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బండా ప్రకాశ్, సుబేదారి : నివాళులర్పిస్తున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్, కాజీపేట : నివాళులర్పిస్తున్న మాదిగ మహాజనుల వేదిక సభ్యులు, ధర్మసాగర్ : పూలమాల వేస్తున్న దయాకర్

# మహోన్నత నేత బాబు జగ్జీవన్‌రామ్

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- బడుగు, బలహీన వర్గాలకు ఆదర్శమూర్తి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్



హనుమకొండ చౌరస్తా : బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొప్పుల ఈశ్వర్, వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 5 : అణగారిన వర్గాల నుంచి అత్యున్నతస్థాయికి ఎదిగిన మహోన్నత నేత బాబు జగ్జీవన్‌రామ్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంట్ సభ్యుడిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి అయ్యారని, ఉప ప్రధానిగా సైతం సేవలందించారని వివరించారు. దేశంలో హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో జగ్జీవన్‌రామ్ కీలకపాత్ర పోషించారన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ సుధీర్‌కుమార్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్‌గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఇంతల యాదగిరి, నాయకులు సల్వాజీ రవీందర్‌రావు, నయీమొద్దీన్, సదాంత్, ఖలీల్, మహేందర్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

**ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి**

నమస్తే నెట్‌వర్క్ : బాబు జగ్జీవన్‌రామ్ జయంతి జిల్లాలో ఘనంగా జరిగింది. మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ధర్మసాగర్‌లో ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్, ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో చైర్మన్ కర్నాటి వరుణ్‌రెడ్డి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్‌కుమార్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, మధుసూదన్, సీఈలు తిరుమల్‌రావు, రాజుహన్, అశోక్, రవీంద్రనాథ్, బికంసింగ్, వెంకటరమణ పాల్గొన్నారు. సామాజిక సమానత్వం, అణగారిన వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని నిట్ ప్రొఫెసర్ రవికుమార్ అన్నారు. కేయూ దూరవిద్యా కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీసీ ప్రతాప్‌రెడ్డి, ఈసీ మెంబర్లు సురేశ్‌లాల్, సుదర్శన్ పాల్గొన్నారు. అలాగే నిట్‌లో ఇన్‌చార్జి డైరెక్టర్ ఉమామహేశ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎల్కతుర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద, దామెర గ్రామ పంచాయతీ వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. దామెర మండలంలోని పులుకుర్తిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు మురళి, మాజీ సర్పంచ్ సత్యం పూలమాలవేసి స్వీట్లు పంచిపెట్టారు. కాజీపేట చౌరస్తాలో మాదిగ మహాజనుల వేదిక, బాపూజీనగర్ చౌరస్తాలో అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్, బొల్లె కుమార్, అరూరి సాంబయ్య, కోటిలింగం పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ దేశానికి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ పాల్గొన్నారు. కమలాపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. శాయంపేటలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుచ్చిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐనవోలులో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చింత అశోక్ నివాళులర్పించారు. హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో సీపీ సన్‌ప్రీత్‌సింగ్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీసీపీలు షేక్‌సలీమా, అంకిత్‌కుమార్, అదనపు డీసీపీ రవికుమార్ ఉన్నారు. హంటర్ రోడ్డులోని కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ పూలమాల వేసి నివాళులర్పించారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

న్యూశాయంపేట/వరంగల్, ఏప్రిల్ 5 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 31వ డివిజన్ వాసవీకాలనీ, దుర్గాదేవి కాలనీ, ప్రశాంత్‌కాలనీలో రూ.కోటీ 20లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. డివిజన్‌లోని ప్రతి వార్డులో రోడ్లు, సైడ్ డ్రెయిన్ నిర్మిస్తున్నామన్నారు. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షుడు అంకేశ్వరపు సురేందర్ పాల్గొన్నారు. అలాగే 11వ డివిజన్ పరిధిలోని రంగంపేటలో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మితో కలిసి ఆయన సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. డివిజన్ అధ్యక్షుడు సంగీత్‌కుమార్, నాయకులు సమద్, రాజ్‌కుమార్, శివ, కమల్, తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**
**TO WHOMSOEVER CONCERN**

We regret to inform our valued customers that due to printing error, the "Use By" date on packets of Karani Dhania Powder Standard Grade (100 gm) of Batch No. JSO7240, LOT No. 1711770T has been incorrectly mentioned as "19-02-25" instead of correct date "19-02-26".

Please note that the product remains safe for consumption until 19-02-26, provided it is stored as per recommended conditions.

We apologize for any confusion caused and appreciate your understanding. For any queries please contact our customer care at 9160444351 or email care@karanispices.com

Sd/- **KARANI SPICES,**
Warangal (Telangana)

# 'స్మార్ట్'గా దోచుకున్నారు

- రోడ్డు మీద రోడ్డు
- నాణ్యతా ప్రమాణాలు గాలికి..
- క్షేత్రస్థాయి తనిఖీలు నిల్
- ఆదరబాదరగా బిల్లుల చెల్లింపులు

వరంగల్, ఏప్రిల్ 5 : స్మార్ట్‌సిటీలో స్మార్ట్‌గా దోచుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్మార్ట్‌సిటీ నిధులు ఖర్చు చేయాలన్న ఏకైక లక్ష్యంతో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారు. గడువు ముగిస్తే ఎక్కడ నిధులు వెనక్కి పోతాయేమోనని ఆదరబాదరాగా అవసరం లేని చోట్ల, రోడ్డు ఉన్న చోటే రోడ్డు వేశారు. అనుకున్న కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి అందినకాడికి దండుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్మార్ట్‌సిటీలో మంజూరైన అనేక పనులు ఇంకా మొదలు పెట్టనే లేదు. చాలా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. స్మార్ట్‌సిటీ గడువు ముగుస్తున్న తరుణంలో నిధులను ఎలాగైనా ఖర్చు చేయాలన్న లక్ష్యంతో పలు కాలనీల్లో రోడ్లు వేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించ లేదు. క్యూరింగ్ కూడా చేయలేదు. రోడ్డు వేసిన రెండు రోజులకే నీళ్లు పట్టడం మానేశారు. వేసిన గన్నీ సంచులను తీసివేశారు. అధికారులు మాత్రం పది రోజుల్లోనే బిల్లులు చెల్లించి అందిన కాడికి దోచుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రేటర్‌లో గుంతలమయమైన రోడ్లు ఎన్నో ఉన్నాయి. అయినా రోడ్డు ఉన్న చోటే మళ్లీ రోడ్డు వేశారు. రాధికా టాకీస్, పిన్నావారి వీధి, శ్రీరాం నగర్ కాలనీల్లో రోడ్డు మీదే రోడ్డు వేశారు. రెండు నెలలుగా స్మార్ట్‌సిటీ నిధులతో చేపట్టిన రోడ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. గతంలో తనిఖీలు చేసి క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ అధారంగా బిల్లులు చెల్లించిన అధికారులు ఇప్పుడు పట్టించుకోలేదు.

**రెండు రోజుల్లోనే బిల్లుల చెల్లింపులు..**

స్మార్ట్‌సిటీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వాటాగా చెల్లించాల్సిన నిధులు విడుదలైన రెండు రోజుల్లో బిల్లుల చెల్లింపులు పూర్తి చేశారు. మార్చి చివరిలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.25 కోట్లు విడుదల చేసింది. అప్పటికే ఎంబీ రికార్డులు చేసిన అధికారులు హడావుడిగా కాంట్రాక్టర్లకు మరుసటి రోజే బిల్లులు చెల్లించారు. కాంట్రాక్టర్లకు ఫోన్లు చేసి పిలిచి మరీ చెక్కులు ఇవ్వడం బల్దియా చరిత్రలో ఎప్పుడూ లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.



శ్రీరాంనగర్‌లో రోడ్డు మీద రోడ్డు వేయించిన బల్దియా అధికారులు

## మెపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రాజేశ్, శ్యాంసుందర్



రాజేశ్,



శ్యాంసుందర్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 5 : ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) జిల్లా కమిటీని శనివారం రాష్ట్ర నాయకుడు పులి ప్రభాకర్ అధ్యక్షతన హనుమకొండలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పులి రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా అమ్మగారి శ్యామ్‌సుందర్, గౌరవ అధ్యక్షుడిగా పులి సదానందం, ఉపాధ్యక్షులుగా సిద్ద సుమన్, గోనెల విజేందర్, మట్టెపల్లి సాంబయ్య, కార్యదర్శులుగా వాసు శ్రీను, రోకుల సందీప్, కేశబోయిన కోటేశ్వరరావు, కోశాధికారిగా మట్టెపల్లి రణధీర్, కార్యవర్గ సభ్యులుగా కట్ల విజయ్, ఉడుతబోయిన క్రాంతికుమార్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు పులి దేవేందర్ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, బోనాల రమేశ్, బరిగెల భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి ప్రభాకర్, హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి బైరి సోమయ్య పాల్గొన్నారు.

## ఆశ్రమానికి వృద్ధురాలి తరలింపు

ఐనవోలు, ఏప్రిల్ 5 : ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం ఆవరణలో ఓ వృద్ధురాలు 15 రోజులుగా ఉంటున్నది. గ్రామస్తుల సమాచారంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం ఆలయానికి చేరుకొని వృద్ధురాలితో మాట్లాడగా, వివరాలు చెప్పేందుకు నిరాకరించింది. దీంతో సహృదయం అనాథాశ్రమం నిర్వాహకులు మహ్మద్ యాకూబ్ చోటును ఐనవోలుకు పిలిపించి వారికి వృద్ధురాలిని అప్పగించారు.



కార్మికులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి అప్పయ్య

## వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోవాలి

మడికొండ, ఏప్రిల్ 5 : ఎండలో పని చేసే కార్మికులకు వడదెబ్బ తగులకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో అప్పయ్య సూచించారు. కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భట్టుపల్లి, కొత్తపల్లి సబ్ సెంటర్లను శనివారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఇటుక బట్టీల్లో పని చేస్తున్న ఒడిశా కార్మికులతో మాట్లాడుతూ.. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. బాలింతలు, కార్మికులు, పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. అనంతరం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విప్లవ, సూపర్‌వైజర్ వల్లభ, ఏఎన్‌ఎంలు సుశీల, సల్మా పాల్గొన్నారు.

## కంకర పోసి వదిలేశారు..

- అసంపూర్తిగా నీరుకుళ్ల -పోలవరం రోడ్డు
- పట్టించుకోని కాంట్రాక్టర్, అధికారులు.. ఇబ్బంది పడుతున్న ప్రజలు



పోలవరం రోడ్డుపై కంకర పోసి వదిలేసిన కాంట్రాక్టర్

ఆత్మకూరు, ఏప్రిల్ 5 : నీరుకుళ్ల గ్రామ శివారు నుంచి పోలవరం వరకు రూ.2.05కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి అక్టోబర్ 1, 2023లో అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. కానీ రెండు నెలల వ్యవధిలో ప్రభుత్వం మారడంతో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడి పనులు అక్కడే అసంపూర్తిగా మిగిలిపోయాయిని రైతులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏడాదిన్నర గడిచినా రోడ్డు పనులు కాక పోవడంతో వారి పనితీరుపై మండి పడుతున్నారు. నిత్యం రైతులు ఈ దారి గుండా వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. ఈ రోడ్డుపై పెద్ద పెద్ద కంకర పోసి వదిలేయడంతో ఎడ్లబండ్లు, కూలీలు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవ తీసుకొని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసి రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.



పెద్ద పెద్ద రాళ్లు పోయడంతో ఇబ్బందులు పడుతున్న రైతు

# సాగునీళ్లు అందక ఎండిపోతున్న వరి

కమలాపూర్, ఏప్రిల్ 5 : మండల కేంద్రంలోని సమ్మక్క గుట్ట ప్రాంతంలో పెద్ద చెరువు నీళ్లు అందక రైతు ఎంబాడి ఐలయ్యకు చెందిన ఆడ, మగ వరి ఎండిపోతున్నది. పెద్ద చెరువులో నీళ్లు ఉన్నప్పటికి చివరి ఆయకట్టుకు నీళ్లు అందక పొట్టదశలో ఎండుతున్నది. ఐలయ్య నాలుగు ఎకరాల్లో ఆడ, మగ వరి సాగు చేశాడు. వ్యవసాయ బావి ఉన్నా నీళ్లు అందడం లేదు. దీంతో రెండు ఎకరాలు పొట్ట దశలో ఎండుతుండడంతో పెట్టుబడులు మీదపడి అప్పులే మిగిలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే గొట్టె రవికి చెందిన రెండు ఎకరాల పొలం నీళ్లు లేక ఎండిపోతున్నది. వ్యవసాయ బావిలో నీళ్లు లేకపోవడంతో సైడ్ బోరు వేసినా నీళ్లు పడలేదు. పెట్టుబడి, సాగు ఖర్చులు పెరిగి అప్పులే మిగిలాయని కన్నీటి పర్యంతమయ్యాడు. చివరి ఆయకట్టుకు పెద్ద చెరువు నీళ్లు అందేలా అధికారులు కృషి చేయాలని వారు వేడుకుంటున్నారు.



నీళ్ల కోసం సైడ్ బోరు వేస్తున్న రైతు గొట్టె రవి



నీళ్లు లేక ఎండిపోతున్న వరి

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



కాళోజీ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 5 : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు కాళోజీ సెంటర్‌లో పోస్టర్లు ఆవిష్కరించారు. ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జల్, జంగిల్, జమీన్, ఇజ్జత్ హమారా హై అంటూ అడవి, ఖనిజ సంపదను కాపాడుకునేందుకు పోరాడుతున్న ఆదివాసీ సంఘాలను నిషేధించి ఆ సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని ఆరోపించారు. ఆదివాసీల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలో ఉన్న చట్టాలను మోదీ, అమిత్‌షా కాలరాస్తున్నారని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసీలపై నిర్బంధం కొనసాగిస్తున్నదన్నారు. గతేడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 400లకు పైగా ఆదివాసీలు, మావోయిస్టులను ఎన్‌కౌంటర్ల పేరుతో చంపేస్తున్నాయని విమర్శించారు. న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేశ్, ఐఎఫ్‌టీయూ నగర కార్యదర్శి బన్న నర్సింగం, అనిల్, రాజేశ్, శ్రీను, మురళీ ఉన్నారు.

## నాణ్యమైన సేవలందించేందుకే ఎల్సీ యాప్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 5 : విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఆన్‌లైన్ ఎల్సీ(లైన్ క్లియర్) యాప్‌ను ప్రవేశపెడుతున్నామని హనుమకొండ సర్కిల్ ఎస్ఈ మధుసూదన్‌రావు తెలిపారు. ఎల్సీలు తీసుకొని పనిచేసే సమయంలో చాలా తప్పిదాలు జరుగుతున్నాయని, ఒక ఫీడర్ బదులు మరో ఫీడర్ ఎంచుకోవడం, పంపిణీ వ్యవస్థను సరిగ్గా గుర్తు చేసుకోకపోవడం, సమాచార లోపం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటిని నివారించడానికి ఆన్‌లైన్ ఎల్సీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ యాప్ ద్వారా సంబంధిత ఏఈ అనుమతి లేకుండా తీసుకునే ఎల్సీలను నివారించొచ్చన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 5 : విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కుందూరు గోపాల్‌రెడ్డి హెచ్చరించారు. హనుమకొండ రాంనగర్‌లోని తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం హనుమకొండ యూనిట్ అధ్యక్షుడు మాదిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయారన్నారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం హనుమకొండ శాఖ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, హనుమకొండ శాఖ సహ అధ్యక్షుడు ఖాజా నయీముద్దీన్, ఉపాధ్యక్షుడు నారాయణరావు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం

కాజీపేట, ఏప్రిల్ 5 : ప్రభుత్వాలు మారిన ప్రజల జీవన ప్రమాణాలు మారడం లేదని, ఎన్నికలలో అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను మర్చిపోయిందని, ప్రజా సమస్యలపై సీపీఎం త్వరలో పోరాటం చేస్తుందని జిల్లా నాయకుడు చుక్కయ్య అన్నారు. దర్గా కాజీపేటలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో మండల సభ్యుడు తొట్టె మల్లేశం అధ్యక్షన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నేరవేర్చలేదన్నారు. నాయకులు రాగుల చక్రపాణి, బొట్ల చక్రపాణి, నాగేశ్వర్‌రావు, సాంబయ్య పాల్గొన్నారు.

## కౌన్సెలింగ్‌కు హాజరుకావాలి

నయీంనగర్, ఏప్రిల్ 5 : జిల్లాలో ఖాళీగా ఉన్న 13ఎంఎల్‌హెచ్‌పీ (మిడ్‌లెవల్ హెల్త్ కేర్ ప్రొవైడర్)పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 7న తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని డీఎంహెచ్‌వో అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హాజరుకాని అభ్యర్థుల ఎంపిక రద్దు చేస్తామని చెప్పారు.

## బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు, ఏప్రిల్ 5 : అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మద్దూరి సాంబయ్య తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శీలం సాంబయ్య, శ్రీనివాస్, బొల్లోజు కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## మా తండాలకు ఆర్టీసీ బస్సు నడపండి

శాయంపేట, ఏప్రిల్ 5 : మండలంలోని సూర్యానాయక్‌తండా, గంగిరేణిగూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడపాలని ఆయా గ్రామాల ప్రజలు శనివారం డిపో మేనేజర్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన చెందారు. పరకాల నుంచి శాయంపేట, ప్రగతిసింగారం మీదుగా గంగిరేణిగూడేనికి బస్సు నడపాలని డిపో అసిస్టెంట్ మేనేజర్ కన్యాకుమారికి వినతిపత్రం అందజేశారు. సూర్యానాయక్‌తండా, గంగిరేణిగూడేనికి ములుగు, హనుమకొండ నుంచి బస్సు నడిపించాలని హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రోజుకు ఒకటి, రెండు ట్రిప్పులు నడిపిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని కోరారు. గ్రామస్తులు జై, రమేశ్, రెడ్డినాయక్, లక్ష్మణ్, భాస్కర్, కిరణ్, భావ్‌సింగ్, సునీల్ ఉన్నారు.

## మాజీ సర్పంచ్ భర్తపై కేసు

కమలాపూర్, ఏప్రిల్ 5 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన పోడేటి రవీందర్‌పై దాడి చేసిన తాజా మాజీ సర్పంచ్ భర్త పోడేటి సారయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన పోడేటి రవీందర్ కిరాణా షాపునకు వెళ్తుండగా పాత పగలు మనుసులో పెట్టుకుని సారయ్య దాడి చేసినట్లు చెప్పారు. రవీందర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

## వైభవంగా సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 5 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిని అయోధ్య రామునిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయ నాట్య మండపంలో భక్తుల సమక్షంలో ఎదుర్కోలు వేడుక నిర్వహించారు. ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, ఈవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తున్న పండితులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

**PLOT FOR SALE**



★ వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565